గడువులోగా అనుమతులను

మంజూరు చేయాలి

- జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక మండలి సమావేశంలో కలెక్టర్

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 21, ప్రభాతవార్త: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తూ టి.జి. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుండి మంజూరు చేయవలసిన అనుమతులను నిబంధనల మేరకు నిర్దేశిత గడువులోగా మంజూరు చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శుక్రవారం పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశానికి హాజరై ఆమె మాట్లాడారు.టి ఫ్రైడ్ ద్వారా షెడ్యూల్డ్ కులాలవారికి ఒకరికి ట్రాన్స్పోర్ట్ సెక్టర్ కింద ఒక కార్,,షెడ్యూల్డ్ తెగల వారికి ఇద్దరికీ కార్,ట్రాక్టర్ ఆండ్ ట్రైలర్స్ వాహనాలకు,,పెట్టుబడి సబ్సిడీ మంజూరుకు కమిటీలో ఆమోదం తెలిపారు.ఇండస్ట్రియల్ ఎస్టేట్ లలో కనీస సదుపాయాలు సంబంధించి చిన్న చిన్న పనులు ఉంటే చేయాలని టి.జి.ఐ. ఐ.సి జోనల్ మేనేజర్ ను ఆదేశించారుఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్ రెడ్డి, ఎల్.డి.యం.భాస్కర్, భూగర్భ జల వనరుల శాఖ డి.డి.రమాదేవి, టి.జి. ఐ. ఐ.సి జోనల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

మాట్లాడుతున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

ప్రతి దివ్యాంగుడికి

ప్రత్యేకమైన గుర్తింపు కార్డు

వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఎంపీడీవోలు, మీసేవ ఆపరేటర్లకు అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

వనపర్తి టౌన్, మార్చి 21 ప్రభాతవార్త: ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూడి ఐడి (యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో యూనిక్ డిజేబుల్ ఐడి అంశంపై ఎంపీడీవోలు, మీసేవ ఆపరేటర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క దివ్యాంగుడికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కార్డు ఉండాలని ప్రభుత్వం యూడి ఐడి (యూనిక్ డిజేబుల్ ఐడి)ని అమల్లోకి తీసుకొచ్చిందని చెప్పారు. రానున్న రోజుల్లో యుడి ఐడి పోర్టల్ ద్వారానే దివ్యాంగులకు ధ్రువపత్రాలు జారీ చేయడం జరుగుతుందని చెప్పారు.యూడి ఐడి కార్డు కోసం దివ్యాంగులు ఆన్లైన్ 'స్వావ్‌లంబన్‌కార్డు.జిఓవి.ఇన్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ఆన్లైన్‌లో అప్లై చేసి లాగిన్ చేసుకున్న తర్వాత స్లాట్ బుక్ చేసుకోవడం ద్వారా, వైద్యులు అసెస్మెంట్ చేయడానికి తేదీ నిర్ధారించడం జరుగుతుందన్నారు. వైద్యుల అసెస్మెంట్ పూర్తయిన తర్వాత దివ్యాంగులకు యూడిఐడి కార్డు పోస్ట్ ద్వారా ఇంటికి వస్తుందని చెప్పారు. గతంలో సదరం పోర్టల్ ద్వారా కేవలం 7 డిజేబులిటీస్‌కి మాత్రమే అవకాశం ఉండేదని, ఇప్పుడు యూడి ఐడి పోర్టల్ లో 21 డిజిబిలిటీస్ కి అవకాశం ఉందని చెప్పారు. దివ్యాంగులకు యూడి ఐడి అప్లై చేసే విషయంలో మీసేవ ఆపరేటర్లది కీలక పాత్రని, ఆన్లైన్లో అప్లై చేసే సమయంలో దివ్యాంగుల వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని చెప్పారు. ఫోన్ నెంబర్, ఇంటి అడ్రస్ సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. ఈ విషయంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు మీసేవ ఆపరేటర్లతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, డి ఆర్ డి వో ఉమాదేవి, డిఎంహెచ్వో శ్రీనివాసులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కరెంటు పనికి పోతే..

కాటికి పంపారు..

లైన్‌మెన్, ఆపరేటర్ నిర్లక్ష్యంతో నిండు ప్రాణం బలి

సబ్ స్టేషన్ వద్ద నిరసన తెలియజేస్తున్న మృతుడి కుటుంబ సభ్యులు

మహేష్ (ఫైల్)

మక్తల్, మార్చి 21 ప్రభాతవార్త: పొట్టకూటి కోసం కరెంటు పనికి పోతే విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంతో ఓ యువకుడు విద్యుత్ స్తంభంపైనే కరెంట్ షాక్‌కు గురై దుర్మరణం పాలైన సంఘటన నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని కర్ని గ్రామ శివారులో శుక్రవారం ఉదయం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మక్తల్ మండలంలోని చందాపూర్ గ్రామానికి చెందిన సిరిపే మహేష్(23) గత కొంతకాలంగా అదే గ్రామానికి చెందిన చిన్న వెంకటేష్ అనే విద్యుత్ కాంట్రాక్టర్ వద్ద విద్యుత్ పనుల మరమ్మత్తు కోసం దినసరి కూలీగా పనులు చేస్తున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం తోటి కూలీలతో కలిసి కర్ని గ్రామ శివారులోని ఎర్సన్ పల్లి గ్రామానికి చెందిన రైతుల పొలాలకు కొత్తగా కరెంటు లైన్ ఏర్పాటు చేసేందుకు కూలీ పనులకు వెళ్లాడు. ఈ విషయాన్ని కాంట్రాక్టర్ చిన్న వెంకటేష్ సంబంధిత కర్ని లైన్‌మెన్ లింగప్పకు తెలపగా, లింగప్ప ఆదేశాల మేరకు కర్ని విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ ఎల్సీ (లైన్ క్లియర్)ఇచ్చాడు. ఈ క్రమంలో విద్యుత్ స్తంభం పైకి ఎక్కి విద్యుత్ వైర్లను సరిచేస్తున్న మహేష్ ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై స్తంభంపైనే ప్రాణాలను కోల్పోయి విగతజీవిగా కిందకు పడ్డాడు. దీంతో ఒక్కసారిగా ఆందోళనకు గురైన తోటి కార్మికులు లైన్ మెన్ లింగప్పకు సమాచారం అందించగా లింగప్ప హుటాహుటిన సబ్ స్టేషన్ వద్దకు చేరుకుని ఆపరేటర్ లక్ష్మణ్‌ను ఈ విషయమై నిలదీశాడు. తమ నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బలి అయిందని ఏమాత్రం పశ్చాతాపం లేకుండా ఇద్దరూ కూడా సబ్ స్టేషన్ నుంచి పరారై తమ మొబైల్ ఫోన్లను స్విచ్ ఆఫ్ చేసుకున్నారు. విషయం తెలుసుకున్న మృతుడి కుటుంబ సభ్యులు, బంధువులు, చందాపూర్ గ్రామస్తులు కర్ని సబ్ స్టేషన్ వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. అనంతరం మహేష్ మృతదేహాన్ని మక్తల్ సబ్ స్టేషన్ వద్ద ఉంచి ఆందోళనకు దిగారు. నిర్లక్ష్యంగా వ్యవహరించి మహేష్ మృతికి కారణమైన విద్యుత్ లైన్మెన్ లింగప్ప, ఆపరేటర్ లక్ష్మణ్‌లపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు మృతుడి కుటుంబానికి -మిగతా2లో..

మొదటి రోజు ప్రశాంతం

- మహబూబ్‌నగర్ జిల్లాలో 41మంది గైర్హాజరు
- ఉమ్మడి పాలమూరులో 45,608మంది నమోదు
- పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేంద్ర బోయి

పరీక్షా కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ విజయేంద్ర బోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, మార్చి 21,ప్రభాతవార్త: ఉమ్మడి పాలమూరు జిల్లాలో పదో తరగతి పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 235 పరీక్షా కేంద్రాల్లో 45608మంది విద్యార్థులకు హాల్ టికెట్లు జారీ చేశారు. మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం12785 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 12744 మంది హాజరై,99.68 హాజరు శాతం నమోదుకాగా, 41మంది గైర్హాజరయ్యారు. నారాయణపేట జిల్లా ఊట్కూరు బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షకు 10నిమిషాలు ఆలస్యంగా వచ్చినందుకు విద్యార్థిని లోపలికి అనుమతించలేదు. కాగా ప్రభుత్వం ఐదు నిమిషాల వరకు ఆలస్యంగా వచ్చినా కేంద్రంలోని అనుమతించవచ్చని తెలిపిన సంగతి తెలిసిందే.

మహబూబ్‌నగర్‌లో కలెక్టర్ తనిఖీ..

పదవ తరగతి పరీక్షలను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మహాత్మా గాంధీ రోడ్,క్రీస్తు జ్యోతి విద్యాలయం, భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. భూత్పూర్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలని సూచించారు.జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ తదితరులు ఉన్నారు.

పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

గద్వాల, మార్చి 21 ప్రభాతవార్త : అంధ విద్యార్థుల పరీక్షా విధానాన్ని ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం గద్వాలలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం, విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు, పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం, మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా హాలులో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, తగినంత వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే, వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్‌ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి

పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ సంతోష్

మాల్‌ప్రాక్టీస్‌కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి తొలి రోజు పరీక్షలకు మొత్తం 7,597 మంది విద్యార్థులు నమోదు కాగా, వీరిలో 7,565 మంది హాజరై, 99.58 హాజరు శాతం నమోదయ్యిందని, 32 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అంధ విద్యార్థుల పరీక్షా తీరును పరిశీలించి, వారికి అందించిన సహాయ రచయిత (స్క్రైబ్), మౌలిక వసతులను సమీక్షిస్తూ, అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు.

పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నారాయణపేటటౌన్,మార్చి21 ప్రభాతవార్త: నారాయణ పేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ (గ్రౌండ్) ఉన్నత పాఠశాలలో గల పదో తరగతి పరీక్షా కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తనిఖీ చేసి పదో తరగతి పరీక్ష సరళని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తొలి రోజు పరీక్షకు వచ్చిన విద్యార్థుల శాతం ఎంత అని పరీక్షా కేంద్రం సీఎస్ విశ్వనాథ్‌ను అడిగగా వంద శాతం నమోదు ఉందని ఆయన కలెక్టర్‌కు తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పరీక్షలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

విద్యార్థులు నిర్ణీత సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి

వనపర్తి,మార్చి 21 ప్రభాతవార్త: పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు పరీక్షలు ప్రారంభమయ్యే సమయానికి ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. శుక్రవారం ఉదయం 9.30 నుండి వనపర్తి జిల్లాలోని 36 కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కాగా జిల్లా కలెక్టర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, బాలుర ఉన్నత పాఠశాలలను సందర్శించారు. పోలీస్ బందోబస్తు, ప్రాథమిక తాత్కాలిక వైద్య కేంద్రం, విద్యార్థులకు తాగునీరు వంటి మౌలిక ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశ్నాపత్రాలు తెరిచే సూపరింటెండెంట్ హాల్లో సి.సి కెమెరా ఏర్పాటు చేశారా లేదా అని పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, ఇన్విజిలేటర్‌లతో సహా పరీక్ష కేంద్రంలో ఏ ఒక్కరినీ సెల్ ఫోన్ లోపలికి తీసుకువచ్చే అనుమతి లేదని చెప్పారు. ఎవరైనా సరే సెల్ ఫోన్ పరీక్ష కేంద్రం బయటనే ఉంచి రావాల్సి ఉంటుందని తెలియజేశారు. వనపర్తి జిల్లాలో 36 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6853 మంది విద్యార్థులు పరీక్షలు రాయవలసి ఉండగా మొదటి రోజు 6842 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. 11మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు జిల్లా విద్యా శాఖ అధికారి తెలిపారు. డిఈఓ మొహమ్మద్ అబ్దుల్ గని, స్థానిక తహసీల్దార్ రమేష్ రెడ్డి కలెక్టర్ వెంట ఉన్నారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలి

- జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు అన్ని సౌకర్యాలు
- పరీక్ష కేంద్రాల్లో వసతులను పరిశీలించిన కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త: 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే 10,557 మంది విద్యార్థుల కోసం 60, పరీక్ష కేంద్రాల ఏర్పాటు చేయగా మొదటి రోజు 10525 విద్యార్థులు హాజరు కాగా, 29 మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించినట్లు, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా, నిర్భయంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం పదవ తరగతి పరీక్షల సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం, దోమల పెంట ప్రభుత్వ ప్రాజెక్టు ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని సదుపాయాలను పరిశీలిస్తూ, పరీక్షా కేంద్రంలోని అన్ని తరగతి గదులను పర్యవేక్షించిన కలెక్టర్, పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు కల్పించిన సదుపాయాలను, త్రాగునీటి వసతిని, విద్యార్థులకు పరీక్షలు రాసే గదుల్లో గాలి, వెలుతురు విస్తరంగా అందేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బాదావత్

విద్యార్థి పరీక్ష సమయానికి

రాకపోవడంతో అనుమతించని అధికారులు

ఉట్కూరు, మార్చి 21 ప్రభాతవార్త : ఊట్కూర్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఉర్దూ మీడియంలో పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థి మహమ్మద్ ఉమర్ శుక్రవారం ఉదయం పరీక్షా కేంద్రానికి వ్యక్తిగత కారణాలవల్ల పది నిమిషాలు ఆలస్యంగా వచ్చాడు.అప్పటికే సమయం ముగిసి పరీక్ష ఆరంభం కావడంతో అధికారులు అనుమతి ఇవ్వలేదు. విద్యార్థి సంబంధిత అధికారులను రిక్వెస్ట్ చేసిన ప్రయోజనం లేకపోయింది. సంబంధిత అధికారులు ఉన్నత అధికారులతో మాట్లాడగా నిబంధనలను ఉల్లంఘించరాదని చెప్పడంతో పరీక్షా కేంద్రంలోని అధికారులు ఆ విద్యార్థికి పరీక్షలు రాయడానికి అనుమతి ఇవ్వలేదు. దీంతో ఆ విద్యార్థి నిరాశగా వెనుదిరిగాడు. ఈ విషయమై సంబంధిత ఉన్నత అధికారులను సంప్రదించగా విద్యార్థి ఏకంగా అరగంట ఆలస్యంగా వచ్చాడు. కాబట్టి అనుమతి ఇవ్వలేదని పేర్కొన్నారు. పరీక్ష ఆరంభమై ఐదు నిమిషాల వరకు ఆలస్యమైనప్పటికీ అనుమతి ఇస్తాం. అని ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదు అని అధికారులు చెప్పారు.

పరీక్ష సెంటర్‌కు ఆలస్యంగా వచ్చిన పదవ తరగతి విద్యార్థి

కుళ్లిన రోటీలు

కాలం చెల్లిన పదార్థాలు

- రిలయన్స్ స్మార్ట్ సూపర్ స్టోర్ తీరు
- వినియోగదారుల ఫిర్యాదు మేరకు అధికారుల తనిఖీ
- స్టోర్ తాత్కాలికంగా మూసివేత
- వనపర్తిలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా..?
- జనాలు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

వనపర్తి టౌన్, మార్చి 21 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉన్నారా.. సామాన్యులు ఫిర్యాదు చేస్తే తప్పా తనిఖీలు చేపట్టరా.. వారి నిర్లక్ష్యమే ప్రజలు ప్రాణాల మీదకు వస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార భద్రత సమస్యలపై ఫిర్యాదు చేసేందుకు పలు మార్లు కార్యాలయానికి వెళ్లినా అధికారులు ఉండరని,ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.

శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ షాపింగ్ స్టోర్‌లో కుళ్లిన ఆహార పదార్థాలు బయటపడటంతో వినియోగదారులు ఫుడ్ సేఫ్టీ,మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకుపోవడంతో వారి అభ్యర్థన మేరకు తనిఖీ చేశారు. పరిశీలనలో భాగంగా కొన్ని ఆహార పదార్థాలు పాచిపోయి, కుళ్లిపోయి ఉండడం అధికారుల దృష్టికి వచ్చింది.షాపింగ్ మాల్ నిర్వాహకులను వివరణ కోరగా ఆహార పదార్థాలపై ఎక్స్పైరీ తేదీ ఉందని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. కుళ్ళిన పదార్థాలను సేకరించి ల్యాబ్‌కు పంపించాలని ల్యాబ్ రిపోర్ట్స్ వచ్చేవరకు స్టోర్‌ను మూసివేయాలని నిర్వాహకులను మున్సిపల్ అధికారులు,ఫుడ్‌సేఫ్టీ అధికారి నీలిమ అదేశించారు. ఇదిలా ఉంటే వనపర్తి జిల్లా ఆహార భద్రత అధికారుల తనిఖీలు చేపట్టకుండా తూతూ మంత్రంగా తనిఖీలు చేస్తున్నారని ఆహారభద్రత సమస్యలను తీర్చేందుకు నిబద్ధత కలిగిన అధికారులను నియమించాలని ప్రజలు కోరుతున్నారు. ఎక్స్పైరీ డేట్ ఉన్నప్పటికీ ఆహార పదార్థాలు కుళ్ళిపోవడంతో అవగాహన లేని చిన్నారులు ప్రజలు ఉపయోగించి అనారోగ్యం బారిన పడితే బాధ్యులు ఎవరని మండిపడ్డారు. జిల్లా ఆహార భద్రత అధికారులపై మండిపడుతున్న ప్రజలు వనపర్తి జిల్లాలో ఆహార భద్రత అధికారులు విధులు సక్రమంగా నిర్వహించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రతి నెల ముడుపులు అందుకుంటూ పర్యవేక్షణ చేయకుండా సక్రమంగా విధులు నిర్వర్తించకుండా ప్రజల ఆరోగ్యాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసినా స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విధులలో ఉన్నామని చెప్పే ఆహార భద్రత అధికారులు కనీస పర్యవేక్షణ చేసినా జిల్లాలో కొంతమేర స్వచ్ఛమైన ఆహార పదార్థాలు దొరుకుతాయని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. హోటల్‌ను లేదా షాపింగ్ మాల్ తనిఖీ చేసినప్పుడు సేకరించిన శాంపిల్లు కార్యాలయంలో దర్శనమిస్తున్నాయి తప్ప ల్యాబ్‌కు పంపిస్తున్నారో లేదో అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలు పాటించని వారిపై చర్యలు తీసుకోవడం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వారిపై చర్యలు తీసుకోవాలని ప్రతి జిల్లాలో నాణ్యమైన ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ స్టోర్

కుళ్ళిపోయిన ఆహార పదార్థాలను చూయిస్తున్న వినియోగదారులు

జోరుగా ఎర్రమట్టి దందా!

రాత్రి వేళల్లో పదులకొద్ది టిప్పర్లతో అక్రమంగా ఎర్రమట్టి తరలింపు

ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి.. పట్టించుకోని అధికారులు

పెద్ద పోతులపాడు శివారులోని మట్టిని తవ్వుతున్న ప్రాంతం

రాత్రివేళల్లో ఎర్రమట్టి తరలిస్తున్న దృశ్యం

అలంపూర్, మార్చి 21 ప్రభాతవార్త : గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో ఎర్రమట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా అన్నట్లు జోరుగా సాగుతుంది. ప్రభుత్వ భూముల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా కొందరు అక్రమార్కులు పదులకొద్ది టిప్పర్ల సహాయంతో ఎర్రమట్టిని అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇలా గత అయిదు రోజుల నుండి రాత్రి వేళల్లో ఈ దందా ఎక్కువగా జరుగుతున్నది. జెసిబిలతో మట్టిని తోడి టిప్పర్లలో లోడింగ్ చేసి తరలించుకుని పోతున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత రెవెన్యూ ,పోలీసు శాఖ అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు ప్రజల నుండి వినిపిస్తున్నాయి. మానవపాడు మండలం పెద్దపొతులపాడు శివారు ప్రాంతంలో ఎర్రమట్టిని అక్రమంగా తరలిస్తూ కొందరు అక్రమార్కులు ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి కొడుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూముల్లో గాని ప్రవేట్ స్థలాల్లో మట్టిని తరలించాలంటే మైనింగ్ శాఖ రెవెన్యూ శాఖ అనుమతులు తప్పనిసరిగా పొందాలి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఎర్రమట్టిని తరలిస్తున్న వారిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి ఈ ఎర్ర మట్టి దందాకు అడ్డుకట్ట వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఎంవీఎస్‌లో యూత్ పార్లమెంట్ ఫెస్టివల్

- ఉమ్మడి జిల్లా నుంచి 134 మంది హాజరు

మహబూబ్‌నగర్, మార్చి 21, ప్రభాతవార్త: మహబూబ్‌నగర్‌లోని ఎంవీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ ప్రారంభించారు. కార్యక్రమాన్ని రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె పద్మావతి తెలిపారు. మహబూబ్‌నగర్, వనపర్తి, జోగులాంబ గద్వాల, నారాయణపేట జిల్లాల నుంచి 18 నుండి 25 సంవత్సరాల యువతి యువకులు 134 మంది పాల్గొని 'ఒకే దేశం ఒకే ఎన్నిక ' అనే అంశంపై మూడు నిమిషాలు మాట్లాడుతారని చెప్పారు. మహబూబ్‌నగర్ నోడల్ జిల్లా నుంచి పదిమంది యువతి యువకులను రాష్ట్రస్థాయికి పంపిస్తారని తెలిపారు. ఈ ఎంపిక కమిటీలో జ్యూరీ సభ్యులుగా మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ టైటాస్ పాల్, జిల్లా యూత్ ఆఫీసర్ వి కోట నాయక్, యువజన సంఘం నాయకుడు పి.అరవింద్, రాజనీతి శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎల్ రాములు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ఇతర కళాశాలల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పద్మావతి

పన్నులు చెల్లించకుంటే నీటి సరఫరా బంద్

మున్సిపల్ కమిషనర్ చిక్కిని శశిధర్ వెల్లడి

ఆత్మకూరు, మార్చి 21 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో నివసిస్తున్న వ్యాపారస్తులు వినియోగదారులు వార్షిక పనులు చెల్లించకుంటే నీటి సరఫరా బంద్ చేయనున్నట్లుగా మున్సిపల్ కమిషనర్ చిక్కిని శశిధర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చి నిరాకరితం ఉన్న నేపథ్యంలో ఇంటి పన్నులు, కిరాణా సముదాయాలకు సంబంధించిన పన్నులు చెల్లించకుండా పట్టణ ప్రజలు మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి సహకరించడం లేదని పలుమార్లు విజ్ఞప్తులు చేస్తున్నప్పటికీ ఏమాత్రం స్పందన రాకపోవడం విచారకరమన్నారు. ఈ నేపథ్యంలో మార్చి చివరి నాటికి వార్షిక పన్నులు చెల్లించని వారి గృహ అవసరాల నిమిత్తం సరఫరా చేస్తున్నటువంటి నీటి కనెక్షన్లను బందు చేయనున్నట్లుగా కమిషనర్ వెల్లడించారు. ఇప్పటికైనా ప్రజలు స్వచ్ఛందంగా పురపాలక సిబ్బందికి సహకరించి వార్షిక పనులు చెల్లించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

నందకుమార్‌కు సన్మానం చేసిన ఎమ్మెల్యే

మల్దకల్, మార్చి 21 ప్రభాతవార్త : శుక్రవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గద్వాల నియోజకవర్గ మల్దకల్ మండల కేంద్రానికిచెందిన దామవెంకటేశ్వర్లు, పద్మావతిల కుమారుడు దామ నందకుమార్ తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ 2,3,4లలో అర్హత సాధించి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు ఇందుకుగాను ఎమ్మెల్యే ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, మాజీఎంపీపీలు రాజారెడ్డి, విజయ్‌కుమార్, మాజీసర్పంచ్ యాకోబు, నాయకులు అజయ్ ,వెంకటన్న, లక్ష్మన్న, నర్సింహులు నరేందర్, మధు, ప్రభాకర్, తిమ్మరాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నందకుమార్‌ను శాలువతో సత్కరించిన ఎమ్మెల్యే

జాబ్ మేళా బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

గద్వాల టౌన్, మార్చి 21 ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి జాబ్ మేళ బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డి డిగ్రీ కళాశాల మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించబోయే జాబ్ మేళా కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళల ద్వారా ఉద్యోగాలను పొందవచ్చని అవకాశాలను వినియోగించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని వారు కోరారు. నేడు స్థానిక ఎంఏఎల్‌డి కళాశాలలో నిర్వహించబోయే జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ జాబ్ మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకొని ఉద్యోగం పొందాలని, ఉన్నత స్థానానికి చేరుకోవడానికి ఇదొక అవకాశంగా భావించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఏఎల్‌డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఖాదర్ పాషా, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి పేదలకు కొండంత ధైర్యం

వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్

పెబ్బేరు, మార్చి 21 ప్రభాతవార్త : పెబ్బేరు మండల పట్టణ కేంద్రానికి చెందిన 16 మందికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం పెబ్బేరు పట్టణ కేంద్రంలో బాధితులకు నేరుగా వారి చేతులకు 400 500/- రూపాయల చెక్కులను అందించిన వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని, బుచ్చారెడ్డి, మన్యం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపురం సహదేవుడు, మహేశ్వర్ రెడ్డి, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, ఆనంద్ సాగర్, రాజశేఖర్ గౌడ్, వల్లపు రెడ్డి ,రణధీర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, తిప్పాయిపల్లి ఎల్ల స్వామి, నవీన్ గౌడ్, బొట్టు శ్రీను, కురుమన్న, మేట్టపల్లి రాములు, రాజు నాయక్, రాంపురం సురేష్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

రైతులకు యంత్రాలు, పరికరాలు పంపిణీ

జిల్లా వ్యవసాయశాఖ అధికారి సక్రియా నాయక్

గద్వాల, మార్చి 21 ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం ఎస్ఎంఏఎం కింద రైతులకు వ్యవసాయ యంత్రాలు, పరికరాలు అందించనున్నారని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకుగాను చిన్న, సన్న కారు మహిళా రైతులు ఎస్సీ, ఎస్టీ మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని, గద్వాల జిల్లాకు రూ.56.88 లక్షలు మంజూరు అయ్యాయని 2024-25 సంవత్సరం మార్చి నెలాఖరులోగా లబ్ధిదారులను ఎంపిక చేసి అవసరమైన యంత్రాలు, ఉపకరణాలు అందించే విధంగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం నుండి ఆదేశాలు జారీ అయినట్లు ఆయన తెలిపారు. దరఖాస్తులను అన్ని మండలాల వ్యవసాయ అధికారులు స్వీకరిస్తారనీ, అందుబాటులో ఉన్న పనిముట్లను బట్టి లబ్ధిదారుల ఎంపిక ఉంటుందని, ఎంపికైన రైతులకు అవసరమైన యంత్రాలు పరికరాలపై రాయితీ పొందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాయితీపై అందించే యంత్రాలు, ఉపకరణాలు బ్యాటరీస్ స్ప్రేయర్స్ 73, పవర్ స్ప్రేయర్స్ 73, రోటవేటర్స్ 30, సీడ్ కమ్ ఫార్టిడిల్ 05, డిస్క్ హారో కీజ్ వీల్స్ 39, పవర్ టిల్లర్ 02, స్ట్రా బేలర్స్ 02, ట్రాక్టర్స్ 03, బండ్ ఫార్మర్ 03, పవర్ విడర్ 02, బ్రష్ కట్టర్ 03 అందించనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

అమరచింత, మార్చి 21 ప్రభాతవార్త : ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్ ఫయాజ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి, ఆర్ఎన్ రమేష్ మాట్లాడుతూ, ఎన్నికలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆశ వర్కర్లకు కనీస వేతనాలు అమలు చేస్తామని వాగ్దానం చేసిన ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్లకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలని అలాగే పిఎఫ్, ఈఎస్ఐతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించకుంటే ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు శాంతమ్మ, సంధ్య, రాజేశ్వరి, సుశీల, మేరీ, శాంతమ్మ, జయరాణి తదితరులు పాల్గొన్నారు.

ఆఫీసర్ కు ఆశ వర్కర్లు వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

రెవెన్యూ సిబ్బందికి వైద్య పరీక్షలు

ఆత్మకూరు, మార్చి 21 ప్రభాతవార్త : ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి రెవెన్యూ సిబ్బందికి శుక్రవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్ సురేందర్ గౌడ్ నేతృత్వంలో రెవెన్యూ సిబ్బందికి బిపి, షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సురక్ష పేరుతో నిర్వహిస్తున్నటువంటి వైద్య పరీక్షలను రెవెన్యూ సిబ్బంది ఉపయోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పలువురు సిబ్బందికి బిపి, షుగర్ పరీక్షలకు సంబంధించి తగు జాగ్రత్తలు సూచించడమే కాకుండా అవసరమైన వారికి మందులను సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆరోగ్య సిబ్బంది, వైద్యులు మహమ్మద్ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల భద్రత కొరకే షీ టీమ్స్

- ఏలాంటి వేదింపులకు గురైన 8712670312 కాల్ చేయండి
- విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం
- షీ టీం అవగాహన కార్యక్రమంలో డీఎస్‌పి

గద్వాల, మార్చి 21 ప్రభాతవార్త : మహిళలు ఎలాంటి వేదింపులకు గురైన వెంటనే షి టీమ్ నంబరు 8712670312 కు కాల్ చేసి సమచారం అందిస్తే, వేధించే వారి నీ షి టీమ్ బృందాలు భరతం పడతాయని, సమచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామనీ డి.ఎస్పి వై.మోగిలయ్య అన్నారు. శుక్రవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల గోనుపాడు నందు జిల్లా ఎస్పీటి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు షి టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహాన కార్యక్రమానికి డీ.ఎస్పి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డి.ఎస్పి మాట్లాడుతూ షి టీం సేవల గురించి, వేదింపులకు గురైనప్పుడు షి టీంను సంప్రదించాల్సిన ఆవశ్యకత, విద్య ప్రాముఖ్యత తెలియజేస్తూ మహిళలు తమ కాళ్ళ పై తాము ఆర్థికంగా నిలబడాలని, విద్య ద్వారానే మహిళా సాధికారత సాధ్యం అవుతుందని అన్నారు. మహిళలు రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670312 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడుతాయాని తెలిపారు. అలాగే వేధింపుల రకాలు, షి టీం ను అప్రోచ్ అయ్యే విధానం ను గురించి తెలియజేశారు. విద్యా ఆవశ్యకత గురించి తెలియజేసి బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాల గురించి, పొక్సో కేసుల నమోదు, శిక్షల గురించి వివరించారు. మహిళలు, బాలికలు సురక్షితంగా ఉండుటకు తీసుకోవాల్సిన జాగ్రత్తల ను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామ్‌మోహన్ రావు, షి టీమ్ సభ్యులు శేషన్న దివ్యవాణి, హన్మంతు, అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో మాట్లాడుతున్న డిఎస్పీ మోగిలయ్య

భూత్పూర్‌లో బీసీ,మత్స్యకారుల ఛలో అసెంబ్లీ భగ్నం

- పీఎస్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన - కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్

భూత్పూర్, మార్చి 21, ప్రభాతవార్త : రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్‌లో బీసీ, మత్స్యకారుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదని పేర్కొంటూ వివిధపార్టీలకు చెందిన భూత్పూర్ మండలం బీసీ, మత్స్యకారులు శుక్రవారం తలపెట్టిన ఛలో అసెంబ్లీ కార్యక్రమాన్ని భూత్పూర్ పోలీసులు అడ్డుకుని భగ్నం చేశారు. వీరిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్ ముందు బీసీలు, మత్స్యకారులు కొంతసేపు ధర్నా, నిరసన నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మత్స్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని, ముదిరాజ్‌లను బీసీ డి గ్రూపు నుంచి తొలగించి బీసీ ఎ గ్రూపులోకి మార్చాలని డిమాండ్ చేశారు. మత్స్యకారుల సంక్షేమం కోసం పదివేల కోట్ల నిధుల్ని ఈ బడ్జెట్‌లోనే కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ముదిరాజ్, మత్స్యకార సంఘం భూత్పూర్ మండల అధ్యక్షుడు గొడుగు వెంకటరాజుతో పాటు వివిధ పార్టీలకు చెందిన బీసీ, మత్స్కార సంఘాల నాయకులు, సభ్యులు మేకల సత్యనారాయ ణ, ముత్యల బాలప్ప, బోల వెంకట్రాములు, గొడుగు అంజనేయులు, గంగాపురం శ్రీనివాసులు, పట్నం శ్రీశైలం, ఎంకంపల్లి మల్లేష్, బోయిని కృష్ణయ్య, అనుప నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ పీఎస్ ముందు నిరసన తెల్పుతున్న దృశ్యం

క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ ఉత్సవం

గద్వాల, మార్చి21 ప్రభాతవార్త: స్థానిక గద్వాల పట్టణంలోని ఎంఏఎల్‌డి డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆడిటోరియం నందు భారత ప్రభుత్వము యువజన సర్వీసులు క్రీడల మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్రం వారు నిర్వహించిన యువ ఉత్సవం 2025 చానా ఉత్సాహభరితంగా పురూతలూగి యువకులను కేరింతలను చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కలందర్ భాష మాట్లాడుతూ ప్రతి యువతీ యువకులు దేశం కోసము దీక్షిత్ భారత్ 2047 డెవలప్మెంట్ కోసం అందరూ ప్రతి యువత తమ యొక్క తెలివి తేటలను ప్రదర్శించి ప్రపంచంలోనే భారతదేశం అగ్రగామి దేశంగా ఎదగాలని అభిప్రాయపడ్డారు. అలాగే పాలమూరు యూనివర్సిటీ పీజీ సెంటర్ ప్రిన్సిపాల్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువతి యువకులు చదువుతోపాటు ఆటలు పాటలు తమ యొక్క కళా నైపుణ్యాన్ని ప్రదర్శించాలని జిల్లా స్థాయిలోనే గాక రాష్ట్రస్థాయి దేశస్థాయిలో మన పాలమూరు కీర్తి ప్రతిష్టలు ప్రదర్శించాలని అన్నారు. అలాగే జిల్లా యువజన అధికారి కోట నాయక్ ప్రతి యువత సమాజ శ్రేయస్సు కోసం భారతదేశము ప్రపంచంలోనే గర్వపడే దేశంగా అవతరించాలని వీక్షిత్ భారత్ 2047 మన కీర్తి ప్రతిష్టలను అప్పటికి ముందు ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్లు అనిల్ గౌడ్, రాజేంద్ర కుమార్, కళాశాల అధ్యాపక బృందం వివిధ కళాశాల నుంచి వచ్చిన యువతి యువకులు ఈ ప్రోగ్రాం లో పాల్గొని కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యక్రమాన్ని భారీ ఆనందాలతో విజయవంతం చేసారు.

ప్రశంసా పత్రాలు అందిస్తున్న ప్రిన్సిపల్ కలందర్ బాషా

వేతనాలు రాకపోవడంతో పారిశుధ్య కార్మికుల బిక్షాటన

ఖిల్లాఘణపురం, మార్చి 21 ప్రభాతవార్త : గత ఆరు మాసాలుగా గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడంతో శుక్రవారం మండల కేంద్రంలో పారిశుధ్య కార్మికులు భిక్షాటన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పానుగంటి శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాలలో మురుగు కాలువలు పరిశుభ్రంతో పాటు, ఇండ్లలో ఉన్న చెత్తను తీసుకుపోవడం రోజు గ్రామంలోని వీధులను పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతరం కృషి చేస్తున్న పారిశుధ్య కార్మికుల జీతాలు ప్రభుత్వం చెల్లించకపోవడం బాధాకరమన్నారు. అటెండర్ నుండి ఉన్నత స్థాయి అధికారులు అందరూ ప్రతి నెల ఒకటవ తారీఖున వేతనాలు పొందుతున్నారని, పారిశుధ్య కార్యక్రమాలు చేస్తూ గ్రామాలను అందంగా ఉంచే మేమేం పాపం చేశామని వెంటనే అధికారులు కల్పించుకుని తమ వేతనాలు చెల్లించాలని ఆరు మాసాలుగా వేతనాలు రాకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు మచ్చని దాసు ,కోశాధికారి గుజ్జుల పుష్ప, కార్యదర్శి పల్లపు శ్రీనివాసులు, వెంకటేష్ ,భాస్కర్, బిక్షపతి, విష్ణు ,నాగరాజు ,అశోక్, ఆగం నాగయ్య, నరసింహ ,బద్రు మండలంలోని అన్ని గ్రామాల నుండి పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలో భిక్షాటన చేస్తున్న పారిశుధ్య కార్మికులు

స్వచ్ఛంద సేవ నాయకుడికి ఘనంగా సన్మానం

మహబూబ్‌నగర్, మార్చి 21 ప్రభాతవార్త : సహాయ ఫౌండేషన్ ద్వారా ప్రజలకు స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేస్తూ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీలో డాక్టరేట్ అవార్డు పొందిన సహాయ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ యాదవ్ ను, దేవరకద్ర మాజీ ఎంపీటీసీ ఉస్కెల వెంకట్ రాములు, శుక్రవారం బహుజన మహనీయులు శోభయాత్ర ముఖ్య నాయకులు పోతూరి రమేష్, సింగిరెడ్డి రమేష్, వారి బృందం తో ఘనంగా సన్మానించారు.

స్వచ్ఛంద సేవ నాయకులను సన్మానించిన బహుజన మహనీయుల శోభయాత్ర నాయకులు

కరెంటు పనికి పోతే..

కాటికి పంపారు..

మొదటి పేజీ తరువాయి భాగం..

మృతదేహం వద్ద రోబిస్తున్న కుటుంబసభ్యులు

న్యాయంచేసే వరకు వెనక్కి తగ్గేది లేదని భీష్మించు కొని కూర్చుని అక్కడేనిరసన తెలిపారు. దీంతో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు బాధిత కుటుంబసభ్యులు, బంధువులతో చర్చలు జరిపి పరిహారంగా రూ.8 లక్షలు అందజేసేందుకు ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ఈ ఘటనపై మక్తల్ ఎస్సై వై. భాగ్యలక్ష్మి రెడ్డి సమాచారం అందుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పరిస్థితిని పర్యవేక్షించారు.

కొత్తూరు, కరివెన, అన్నాసాగర్ గ్రామాల్లో

పర్యటించిన మాజీ ఎమ్మెల్యే ఆల

భూత్పూర్, మార్చి21, ప్రభాతవార్త: భూత్పూర్ మండలంలోని కొత్తూర్, కరివెన, అన్నాసాగర్ గ్రామాలను శుక్రవారం దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పర్యటించారు. కరివెన బీఆర్ఎస్‌పార్టీ కార్యకర్త బోయ బుచ్చన్న వారం రోజుల క్రితం మృతిచెందగా, విషయం తెల్సుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల మృతుని ఇంటికి చేరుకుని మృతుడు బోయ బుచ్చన్న చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘ నంగా నివాలర్పించి ఆయన కుటుంబ సభ్యుల్ని పరామర్శించారు. ఇదేవిధంగా కొత్తూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకుడు శివ మాతృమూర్తి పక్షం రోజుల క్రితం మరణించగా, శివను ఓదార్చి, శివ మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అన్నాసాగర్ గ్రామంలో గొల్ల పెద్ద కురుమయ్య మృతి చెందగా ఆయన ఇంటికి వెళ్లి మృతుడు కురుమయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట భూత్పూర్ బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్‌తో పాటు నాయకులు కదిరే అశోక్‌రెడ్డి, మనెమోని సత్యనారాయణ, సత్తూర్ నారాయణగౌడ్, టి మురళిధంగౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి, మేకల సత్యనారాయణ, మూష సాయిలు, ఆగిరి సత్యం, పులగుర్ల మల్లేష్ తదితరులు ఉన్నారు.

చెట్లను సంరక్షించుకోవాలి

మండల పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి

ఆత్మకూరు, మార్చి 21 ప్రభాతవార్త : ఆత్మకూరు మండల పరిధిలోని ప్రధాన రహదారులకు ఇరువైపులా నాటిన చెట్ల తో పాటుగా ఆయా గ్రామాలలో నాటిన చెట్లను గ్రామపంచాయతీ సిబ్బంది సంరక్షించుకోవాలని ఆత్మకూరు మండలం పంచాయతీ అధికారి శ్రీరామ్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మండలంలోని పిన్నంచర్ల గ్రామంలో పర్యటించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని మురుగు కాలువలను శుభ్రం చేయడమే కాకుండా ప్రతినిత్యం రోడ్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అంతేకాకుండా గత సంవత్సరం కాలం నుండి గ్రామ కూడలిలో నాటిన చెట్లను సంరక్షించుకొని భవితరాలకు కాలుష్యరైత సమాజాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రాజు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎంపిడిఓ

విద్యార్థులకు భోజనం పెడుతున్న ఎంపిడిఓ చంద్రశేఖర్

లింగాల, మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను ఎంపిడిఓ చంద్రశేఖర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం, స్టాక్ రిజిష్టర్, వంట సామాగ్రి, కూరగాయలు తదితర వాటిని పరిశీలించారు. అనంతరం ఎంపిడిఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచిం చారు. వంటచేసే ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. ప్రస్తుతం పదవ తరగతి జరుగుతున్న నేపథ్యంలో ఆయా సెంటర్లో విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా నీటివసతిని అందుబాటులో ఉంచాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు మంచి చదువులు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు పేరు తేవాలని కోరారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్నభోజనం చేశారు. వీరి వెంట ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

సిపిఎం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి

ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త: ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు కేటాయించాలని సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక తహసిల్దార్ ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు వినతిపత్రంలో డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లతో పాటు భూమిలేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా రూ.12 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ ప్రమీలకు అందజేశారు. తహసీల్దార్ తో పాటు ఉప తహసీల్దార్ పరుష్ నాయక్, సిపిఎం నాయకులు చింతల నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ పై అప్రమత్తంగా ఉండాలి:ఎంపిడిఓ

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపిడిఓ

నవాబుపేట, మార్చి 21 ప్రభాతవార్త: గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ కూలీలు ఎండ వడదెబ్బ పై ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రా

నాగర్‌కర్నూల్ : పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న డీఈఓ

భూత్పూర్ : పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్

గద్వాల : పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు

వనపర్తి : పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

పది పరీక్ష.. 1వ రోజు ప్రశాంతం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మార్చి 21 ప్రభాతవార్త: తప్పిదాలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించాలని డీఈఓ రమేష్ కుమార్ ఉదయం వైర్లెస్ సెట్ ద్వారా ఆదేశాలు జిల్లాలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో భాగంగా శుక్రవారం తొలి రోజు ప్రశాంతంగా ముగిసిందని, నాగర్ కర్నూల్ జిల్లాలో మొత్తం 60 పరీక్ష కేంద్రాల్లో 10,557 మంది విద్యార్థులు నేటి టెన్త్ పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 10,528 మంది విద్యార్థులు హాజరయ్యారు. తొలిరోజు 99.70 శాతం మంది పరీక్ష రాశారు. రెగ్యులర్ విద్యార్థుల్లో 29 మంది విద్యార్థులు నేటి పరీక్షకు గైర్హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, సిఎన్ఆర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న పరీక్ష కేంద్రాలను డీఈఓ రమేష్ కుమార్‌తో కలిసి అదనపు కలెక్టర్ పి అమరేందర్ తనిఖీ చేశారు. పట్టణంలో 7 కేంద్రాల్లో పరీక్షలను నిర్వహించినట్లు డీఈవో తెలిపారు. పదో తరగతి పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష నిర్వహించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల్లో శుక్రవారం జరిగిన తొలి రోజు మొదటి భాష పరీక్షా ప్రశాంత వాతావరణంలో కొనసాగిందని డిఇఓ తెలిపారు. అమ్రాబాద్ మండలంలోని దోమల పెంట పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ పి అమరేందర్, కల్వకుర్తి పట్టణంలోని పలు పరీక్షా కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు ప్రాంతీయ విద్యా సంచాలకులు, పదవ తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి తనిఖీ చేశారని, 4 టీములతో పర్యవేక్షణాధికారులు జిల్లాలోని 37 పరీక్షా కేంద్రాలను తొలిరోజే తనిఖీ చేసి పదో తరగతి పరీక్షలను అత్యంత ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్నట్లు డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. మొదటిరోజు పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీసింగ్ కేసులు నమోదు కాలేదని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా పరీక్షలను అత్యంత జాగ్రత్తగా కొనసాగించాలని పలు సూచనలు సూచించారు. పరీక్షల నిర్వాహణలో పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, నోడల్ అధికారి కురుమయ్య, మండల విద్యాధికారులు శంకర్ నాయక్, భాస్కర్‌రెడ్డి, చంద్రుడునాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సెక్షన్ క్లర్క్ సాయి, పవన్ పాల్గొన్నారు.

భూత్పూర్, మార్చి 21, ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి ఆరంభమైన టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పరీక్షల్ని సజావుగా నిర్వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి పరీక్షల నిర్వహకులు, సంబంధిత అధికారులను ఆవేశించారు. శుక్రవారం కలెక్టర్ పరీక్షలు నిర్వహిస్తున్న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మాడల్ బేసిక్ స్కూల్, గాంధీరోడ్ హైస్కూల్, క్రీస్తుజ్యోతి విద్యాలయం, భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్ పరీక్షా కేంద్రాల్ని కలెక్టర్ విజయేంద్రబోయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. భూత్పూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న టెన్త్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ నిర్వహించిన అనంతరం ఇక్కడే విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయేంద్రబోయి మాట్లాడుతూ జిల్లాలో మొత్తం టెన్త్ విద్యార్థిని విద్యా ర్థులు 12వేల 785మంది హాజరు కావాల్సి ఉండగా, 12వేల744మంది హాజరై తొలిరోజు పరీక్షకు 99.67 శాతం నమోదయ్యారని పేర్కొన్నారు. తొలిరోజు కేవలం 41మంది మాత్రమే గైర్హాజరయ్యారని కలెక్టర్ తెలిపారు. ఇందులో భూత్పూర్ మండలంలోని 11ఉన్నత పాఠశాలల నుంచి రెండు సెంటర్లు(భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్, న్యూఎరా హైస్కూల్) మొత్తం 449మంది టెన్త్ విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, ఒకే ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడని, మొత్తం 448మంది రెండు సెంటర్లలో టెన్త్ పరీక్షలు రాశారని భూత్పూర్ ఎంఈఓ ఉషారాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానికసంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఎంపీడీఓ ప్రభాకర్, తహశిల్దార్ జయలక్ష్మి పాల్గొన్నారు.

గద్వాల టౌన్, మార్చి 21 ప్రభాతవార్త : పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు శుక్రవారం జిల్లా కేంద్రం లోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. విశ్వేశ్వరయ్య మెమోరియల్ హైస్కూల్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల తదితర పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్షాసరళిని తెలుసుకున్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశాం అని, పరీక్షా సమయంలో విద్యార్థులకుఎటువంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నుసమర్థంగా నియంత్రించాలి అని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో డి.ఎస్పి వై. మోగిలయ్య, పట్టణ ఎస్సై కళ్యాణ్ కుమార్ తదితరలు ఉన్నారు.

వనపర్తి క్రైమ్, మార్చి 21 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కేంద్రంలో ఉన్న పదవ తరగతి వార్షిక పరీక్ష కేంద్రాలు సరస్వతి శిశు మందిర్ స్కూల్, హరిజనవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పరీక్ష కేంద్రం నందు పరీక్షలు జరుగుతున్న సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్163 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. జిల్లాలోని 36 పరీక్ష కేంద్రాలలో 6853 మంది విద్యార్థులు పరీక్ష రాస్తున్నారని తెలిపారు, ఈ పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి సీఐ, కృష్ణ, వనపర్తి పట్టణ ఎస్సై, హరిప్రసాద్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్, మార్చి 21 ప్రభాతవార్త : శ్రీరంగాపూర్ మండల పరిధిలోని జడ్పీ హెచ్ఎస్ స్కూల్లో శుక్రవారం రోజు 10వ తరగతి తెలుగు పరీక్ష ప్రారంభం అయ్యాయి. పరీక్ష కేంద్రంలో అయ్యవారిపల్లి, నాగసానివల్లి, వెంకటాపురం, శ్రీరంగపూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాల, కేజీ విబి పాఠశాల, బాలుర పాఠశాలనుండి మొత్తం156 మంది విద్యార్థులు ఉన్నారు. మొదటిరోజు జరిగిన తెలుగు పరీక్షకు మొత్తం 156 మందిహాజరు అయ్యారనిచీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్ వెంకటరమణ, నారాయణరెడ్డి తెలియజేయడం జరిగింది.

ఇటిక్యాల, మార్చి 21 ప్రభాతవార్త: ఉమ్మడి ఇటిక్యాల మండలంలో శుక్రవారం నుండి ప్రారంభమైన పదవ తరగతి వార్షిక పరీక్షలు4 పరీక్ష కేంద్రాలలో 409 మంది విద్యార్థులకుగాను ఒక్క విద్యార్థి మాత్రమే గైర్హాజరు అయినట్లు మండల విద్యాశాఖ అధికారులు అమీర్ పాష, వెంకటేశ్వర్లు తెలిపారు. ఇటిక్యాల మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రంలో191 మంది విద్యార్థులకుగాను అందరు విద్యార్థులు హాజరయ్యారు. అదేవిధంగా ఎర్రవల్లి మండలంలో 3పరీక్ష కేంద్రాలుఏర్పాటు చేయగా కొండేరులో 146 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరుకాగా కోదండపురం పరీక్ష కేంద్రంలో 127 మంది విద్యార్థులకు గాను 126 మంది విద్యార్థులుహాజరై ఒక్కవిద్యార్థి మాత్రమే గైర్హాజరయ్యారు. అలాగే ఎర్రవల్లి మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో 176 మంది విద్యార్థులకు గాను అందరూ హాజరైనట్లు మండల విద్యాశాఖ అధికారులుఅమీర్ పాష, వెంకటేశ్వర్లు తెలిపారు.

పెద్దేరు, మార్చి 21 ప్రభాతవార్త : పట్టణంలోని రెండు ప్రభుత్వ పాఠశాలలు జిల్లా పరిషత్ బాలుర పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల పాఠశాల, రెండు ప్రైవేటు పాఠశాలలు మాస్టర్ మైండ్ హై స్కూల్, లిటిల్ స్కాలర్స్ స్కూల్ మొత్తం నాలుగు సెంటర్లలో మొత్తం 651 విద్యార్థులు1 గైర్హాజరు, మరొకరికి కంటి చూపు లేనందున సహాయకునితో పరీక్ష రాపించారు.

మక్తల్, మార్చి 21 ప్రభాతవార్త: మక్తల్ పట్టణంలో ఏర్పాటు చేసిన ఆరు పరీక్ష కేంద్రాలలో మొత్తం 1373 మంది విద్యార్థులకుగాను శుక్రవారం మొదటిరోజు నిర్వహించిన తెలుగు పరీక్షకు 1371 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. కాగా ఇద్దరు విద్యార్థులు పరీక్షకు గైహాజరైనట్లు మండల విద్యాధికారి అనిల్ గౌడ్ తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించడంతో ఎస్సై వై. భాగ్యలక్ష్మిరెడ్డి సిబ్బందితో కలిసి బందోబస్తును నిర్వహించారు.

ఉప్పునుంతల, మార్చి 21 ప్రభాతవార్త: మండలంలోని ఉప్పునుంతల, కంసానిపల్లి, పెనిమిళ్ళ, వెల్టూర్ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, కెజిబివి పాఠశాలలకు చెందిన 161 మంది విద్యార్థులకు గాను 161 మంది విద్యార్థులు పరీక్షల కుహాజరైనట్లు చీఫ్‌సూపరింటెండెంట్ లక్ష్మారావు వివరించారు. **చిన్న చింతకుంట, మార్చి 21 ప్రభాతవార్త :** మండలంలో చిన్న చింతకుంట, వడ్డేమాన్ జడ్పీ ఉన్నత పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. చిన్నచింతకుంట పరీక్ష కేంద్రంలో 263 విద్యార్థులకు గాను 262 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదని చిప్ సూపర్ డెంట్ గంగయ్య తెలిపారు. వడ్డేమాన్ పరీక్ష కేంద్రానికి 210 మంది విద్యార్థులకు గాను 209 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. ఒక విద్యార్థి పరీక్షకు హాజరు కాలేదని చీఫ్ సూపరింటెండెంట్ సాయన్న తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ ఎల్లన్న పరిశీలించారు.

ధన్వాడ మార్చి 21 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ధన్వాడలో బాలుర ఉన్నత పాఠశాల మోడల్ హైస్కూల్లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు, ఈ ఎగ్జామ్స్ సెంటర్లను డిఈవోగోవిందరాజు పర్యవేక్షించారు.

నారాయణపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా పరిధిలోని వివిధ పదవ తరగతి పరీక్ష కేంద్రాలవద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును నిర్వహించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.

లింగాల, మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఆశ్రమపాఠశాల, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంబట్ పల్లి పాఠశాలలకు చెందిన మొత్తం 296 విద్యార్థినీ, విద్యార్థులకు గానూ ఇద్దరు విద్యార్థులు గైర్హా జరు అయినట్లు చీఫ్ సూపరింటెండెంట్‌లు రాంసింగ్, నరేందర్‌రెడ్డి తెలిపారు. రెండు పరీక్ష కేంద్రాల్లో కలిపి 296 మంది విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 116 మంది విద్యార్థులకు ఒకరు గైర్హాజరు కాగా, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 180 మంది విద్యార్థులకు 179 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు అయి, ఒకరు గైర్హాజరు అయినట్లు తెలిపారు.

◆ ఉత్సాహంగా పరీక్ష రాసిన విద్యార్థులు ◆ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఆర్‌జేడీ, డీఈఓలు

ఇటిక్యాల పరీక్ష కేంద్రంలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

విద్యార్థులు ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోండి

◆ ఎంఈఓ బషీర్ అహ్మద్

లింగాల, మార్చి 21 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఎమ్మార్సీ కార్యాలయంలో ఆధార్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులు ఆధార్ అప్డేట్, పుట్టిన తేది, పేర్లు మార్పు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. మండలంలోని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చొరవ తీసుకొని అపార్ఐడి నందు నమోదు కాకుండా ఉన్న విద్యార్థులు ఆధార్ అప్డేట్, ఇతర సమస్యలను చొరవ తీసుకొని పూర్తి చేయాలని సూచించారు.

తెలుగు మత్స్యకారుల ముందస్తు అరెస్టు

బిజినేపల్లి, మార్చి21 ప్రభాతవార్త: అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోలీసులు మత్స్యకారుల ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల అల్లోజీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన తెలుగు మత్స్యకార ముదిరాజ్‌కులస్తులను ప్రభుత్వం మరోసారి వంచించింది అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో తెలుగు మత్స్యకార ముదిరాజ్ కులస్తుల ఆర్థిక అభివృద్ధికి నిధులు కేటాయించని ప్రభుత్వం తెలుగు మత్స్యకార ముదిరాజులను అవమానించిందని విమర్శించారు. మత్స్యకారుల చిరకాల వాంఛ అయిన రిజర్వేషన్ విషయంలో ఉన్న కేసును సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేస్తూ రిజర్వేషన్ బిసి డి నుంచి బీసీ ఏకు మార్చాల్సిందిగా గౌరవ సుప్రీం కోర్టు ఉత్తర్వులను ఇచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరచడం లేదని విమర్శించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా తెలుగు మత్స్యకార ముదిరాజులకు క్యాబినెట్లో స్థానం కల్పిస్తూ మంత్రి పదవి ఇస్తామని చెప్పి ప్రభుత్వం మోసగించిందన్నారు. అరెస్ట్ అయినవారిలోజిల్లా డైరెక్టర్ మస్కూరి బంగారయ్య, ఈర్ల భూపేష్, జాజాల అంజి బీసీ సంఘం మండలప్రధాన కార్యదర్శి, సంఘ డైరెక్టర్లు భాషమోని ఆంజనేయులు, బొడ్డు ఆంజనేయులు, తుమ్మల శేఖర్, గంగనమోని శివ, కంపిల్ల శ్రీశైలం, గుణమోని మల్లికార్జున్, సిద్దుల శివకుమార్, గంగనమోని నరసింహ, కావలి శ్రీను, కృష్ణయ్య, భాష మోని మౌలాలి సిద్దుల శివరాజు, కిషోర్ తదితరులు ఉన్నారు.

కంటి అద్దాల పంపిణీ

మక్తల్, మార్చి 21 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంతాల్లోని కంటి లోపంతో బాధపడుతున్న ప్రజల ఇబ్బందులను గుర్తించి వారికి ఉచితంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు ఉచితంగా ఆపరేషన్లు చేయించి మందులు, కంటి అద్దాలు పంపిణీ చేయడం అభినందనీయమని మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి అన్నారు. వాకిటి శ్రీహరి సేవాసమితి, కందూరు రామ్ రెడ్డి కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని మంతన్ గోడ్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా దాదాపు 120 మంది శిబిరానికి హాజరు కాగా వారికి కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో 52 మంది కంటి చూపు లోపంతో బాధపడుతున్నట్లు గుర్తించి వారిని శస్త్ర చికిత్సల నిమిత్తం మహబూబ్‌నగర్‌కు తరలించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కె.అంజనేయులు గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు రవికుమార్, నాయకులు కట్ట సురేష్, కృష్ణయ్య గౌడ్, రాజారెడ్డి, చందర్, కృష్ణ, కంటి వైద్య సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, జ్యోతి, సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఫోటోగ్రాఫర్ కార్యవర్గ సభ్యునిగా రఫిక్

చిన్న చింతకుంట, మార్చి 21 ప్రభాతవార్త : మండల ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నూతన జిల్లా కార్యవర్గానికి సీనియర్ ఫోటోగ్రాఫర్ రఫిక్‌ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మండలం ఫోటోగ్రాఫర్లు కార్యవర్గ సభ్యునిగా ఎన్నికైన రఫీక్‌ను శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్‌నజీర్, రఫు, శ్రీను, ఖాదర్, శరత్, ఇసాక్ పాల్గొన్నారు.

గోడపత్రిక విడుదల

ఊట్కూరు, మార్చి 21 ప్రభాతవార్త: ఊట్కూరు మండల కేంద్రంలోని తెలంగాణ భవన ఇతర నిర్మాణ సంఘ రాష్ట్రంలో భవన ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎల్కోటి చెన్నప్ప డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం "74 రాష్ట్ర మూడవ మహాసభలు మహబూబ్ నగర్ పట్టణం కేంద్రంలో జరుగుతున్నాయని రాష్ట్రమూడవ సభలను విజయవంతం చేయాలని కోరుతూ ఉట్కూరు మండల కేంద్ర పరిధిలోని అమీన్పూర్, పగిడిమారి, నిడుగుర్తి, పెద్దజెట్రం గ్రామాల్లో ప్రచార కార్యక్రమము నిర్వహించారు. ఉట్కూరు భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రాన్ని, గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా చెన్నప్ప మాట్లాడుతూ వ్యవసాయ రంగంతర్వాత అత్యధిక మందికి ఉపాధి నిచ్చేది నిర్మాణరంగం అన్నారు. దేశంలో 25 కోట్ల మంది రాష్ట్రంలో 30లక్షలమంది ఆధారపడి జీవిస్తున్నారని వీరి కోసం 1996 లో చట్టం వచ్చింది రాష్ట్రంలో 2009లో చట్టం సంక్షేమ బోర్డు తీసుకువచ్చారని వారందరికి పథకాలు వర్తించేలా చూడాలన్నారు.

బ్యాక్ లాగ్ సీట్ల ప్రవేశాలకు ఆహ్వానం

కెటిదొడ్డి, మార్చి21 ప్రభాతవార్త: కెటిదొడ్డి మండలానికి సంబంధించిన ర్యాలంపాడు రిజర్వాయర్ సమీపంలో ఉన్న మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న బీసీ మహాత్మ జ్యోతి బా పులే బాలుర పాఠశాలలో 2025 2026 విద్యా సంవత్సరంలో ఆరవ తరగతి, ఏడవ తరగతి ఎనిమిదవ తరగతి తొమ్మిదవ తరగతి ఆంగ్ల మీడియంలో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ సీట్లకు ప్రవేశ ప్రకటన వెలువడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసి, ఈబీసీలకు తెలంగాణకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కెటి దొడ్డి మహాత్మ జ్యోతి బాపులే గురుకుల కళాశాల, పాఠశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాసరావు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఆన్లైన్లో మార్చ్ 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరడమైనది.

విద్యార్థులకు వాహన సదుపాయం కల్పించిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు

ధన్వాడ, మార్చి21 ప్రభాతవార్త : ధన్వాడ మండలంలోని గున్ముక్ల గ్రామానికి చెందిన బీజేవైఎం రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ రెడ్డి తన స్వంత ఖర్చుతో గున్ముక్ల, మంత్రోనిపల్లి, ఎంనోనిపల్లి గ్రామాలకు చెందిన పదవ తరగతి విద్యార్థులకు ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేర్చడానికి రెండు వాహనాలను సమాకూర్చారు. ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ గున్ముక్ల గ్రామం నుండి ధన్వాడ పరీక్ష కేంద్రానికి చేరుకోవడానికి సరైన రవాణా సౌకర్యం లేనందువల్ల గత రెండు సంవత్సరాల మాదిరిగా ఈ సంవత్సరం కూడా రవాణా సౌకర్యం కల్పించానని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సూచన మేరకు బాలురు, బాలికలకు వేరువేరుగా వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. ఈకార్యక్రమంలో హన్మిరెడ్డి, కృష్ణయ్య, గురునాథ్ రెడ్డి, నర్సిములు గౌడ్, రవి గౌడ్, రవి, శ్రీకాంత్, సతీష్, కళ్యాణ్, సోను, శివ, భరత్, నరేష్, నాని, ఉపాధ్యాయులు, యువకులు పాల్గొన్నారు.

అవినీతికి అందలం ఎందుకు?

◆ డిఎస్ఓ అవినీతిపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలి

◆ పీవీ పేరుతో వాటాలేసుకున్న వారు..

◆ ఒకరిని సస్పెండ్ చేసినా....ఇంకొకరిని ఎందుకు కాపాడుతున్నారు?

◆ కేసులు నమోదు చేశామని చెబుతూ... ధాన్యం రికవరీపై దృష్టి ఏదీ?

◆ బీసీ పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

వనపర్తి క్రైమ్, మార్చి21 ప్రభాతవార్త: సివిల్ సప్లయ్ శాఖలో ధాన్యం పేరుతో కోట్లాది రూపాయలు దండుకున్న అవినీతి అధికారి కాశీ విశ్వనాథ్‌ను ఇంకా ఎన్ని రోజులు అందలం ఎక్కిస్తారని బీసీ పొలిటి కల్ జెఎసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాశీ విశ్వ నాథ్ వనపర్తి డీఎస్ఓగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచే అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, జిల్లాలో దాదాపు 40 మిల్లులకు అర్హత ఉన్నా తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించారన్నారు. సస్పెండైన పాత డీఎం ఇర్ఫాన్, డిఎస్ఓ కాశీ విశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి ఫిజికల్ వెరిఫికేషన్ పేరుతో వసూళ్లకు పాల్పడి ఆపై వాటాలేసుకున్నారని మండి పడ్డారు. విద్యుత్ కనెక్షన్ లేని మిల్లులకు ధాన్యం కేటాయింపులు ఏ ప్రాతిపదికన కేటాయించారో చెప్పాలని, కెపాసిటీకి మించి డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వని వారికి దొడ్డు ధాన్యం కేటాయింపులు చేశారన్నారు. సస్పెండ్ వరకు వెళ్లిన డిఎస్ఓ ఎంత ముడుపులు ఇస్తే ఇక్కడ కొనసాగించేందుకు ఉన్నతాధికారులు ఒప్పుకున్నారని ప్రశ్నించారు. అవినీతి అక్రమాల నేపథ్యంలో ఒకరిని సస్పెండ్ చేసినా.. ఇంకొకరిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. డీ ఫాల్టర్ల మీద కేసులు నమోదు చేశామని చెబుతున్న అధికారులు ధాన్యం రికవరీపై దృష్టి ఎందుకు పెట్టడం లేదో చెప్పాలన్నారు. ఈ విధానం వల్ల సివిల్ సప్లయ్ అధికారి రైస్ మిల్లర్లకే అధిక లాభం చేస్తున్నా రని, అర్హత ఉన్న 40 మిల్లులకు కాకుండా అసంపూర్తి మిల్లులకు, పక్క జిల్లా మిల్లులకు సీఎంఆర్ కేటాయింపులు చేసినట్లు రుజువైనా చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారని ప్రశ్నించారు. ఈ విషయంపై పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, పట్టణ అధ్యక్షులు దేవర శివ, కొత్తకోట మండల అధ్యక్షుడు ఆంజన్న యాదవ్, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, శేఖర్ గౌడ్, రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాచాల యుగంధర్ గౌడ్

బస్సు ప్రమాదంలో రేషన్ డీలర్ మృతి

పెబ్బేరు, మార్చి 21 ప్రభాతవార్త: మున్సిపల్ కేంద్రంలో ఎస్సీ కాలనీ బస్ స్టాప్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో చేనిమిల్ల కు చెందిన రేషన్ డీలర్ హనుమంతు మృతి చెందాడు. అంబేద్కర్ కాలనీ బస్టాప్‌దగ్గర బస్సుదిగే క్రమంలో సడన్ బ్రేక్‌చేయడం వల్లకాలుజారి వెనక టైరు కిందపడినట్లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై హరి ప్రసాద్ రెడ్డి తెలియజేశారు.

నేడు లింగాలలో విద్యుత్ అంతరాయం

లింగాల, మార్చి 21 ప్రభాతవార్త: మండలంలోని ఆయా గ్రామాల్లో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని విద్య

చిన్నచింతకుంటలో: అగ్గికి బూడిదైన హరితహారం మొక్కలు

ధన్వాదలో: కాలిపోయిన హరితహారం మొక్కలు

హరిత మొక్కలకు నిప్పు పర్యావరణానికి ముప్పు

- హరితహారం మొక్కలకు కొవరడిన రక్షణ
- మొక్కలు కాలిపోయిన పట్టించుకోని అధికారులు

చిన్నచింతకుంట, మార్చి 21 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారంలో భాగంగా గ్రామాల్లో రోడ్డుకి ఇరువైపుల పెద్ద ఎత్తున మొక్కలు నాటిన ప్పటికీ కొందరు రైతులు బాటసారుల తప్పిదంతో మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. ఇలాంటి ఘటన ఉద్యాల శివారులో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి వచ్చే రోడ్డు ఇరువైపులా వేసిన హరితహారం మొక్కలు పెరిగి వృక్షాలుగా మారుతున్న తరుణంలో కొందరు రైతులు తప్పిదంతో తమ వ్యవసాయ గిట్ల సమీపంలో ఉన్న పిచ్చి మొక్కలు చెత్తా చెదారం ముళ్ళ కంపలు తగలబెట్టి క్రమంలో హరితహారం మొక్కలను కూడా కాల్చివేస్తున్నారు. సంవత్సర కాలంగా హరితహారం మొక్కలను కాపాడుతూ వృక్షాలుగా మారుతున్న తరుణంలో అగ్గికి బూడిదవుతుండడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరకపోవడంతో పాటు ప్రజాధనం వృధా అవుతుందని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని పర్యావరణవేత్తలు వాపోతున్నారు. క్షేత్రస్థాయిలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో హరితహారంనెరవేరలేని లక్ష్యంగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మిగిలిన మొక్కలకైనా రక్షణ కల్పించాలని, వాటిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్థానికులు కోరుతున్నారు.

ధన్వాడ, మార్చి 21 ప్రభాతవార్త : లక్షలు పెట్టి హరితహారంలో మొక్కలు నాటుతున్న వాటి రక్షణ కొరవడింది. మొక్కలు నాటి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి ఏడాది హరితహారంలో మొక్కలు నాటుతున్నారు కాని తీరా అవి పెద్దగా అయిన తర్వాత వాటి రక్షణ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో నాటిన మొక్కలన్ని పాడైపోయయి. ధన్వాడ నుంచి పాతపల్లికి వెళ్లే రహదారిలో హరితహారంలో వాటిన మొక్కలు పూర్తిగా కాలిపోయాయి. దీని గురించి అధికారులు ఎవ్వరు పట్టించుకోవడం లేదు. రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటారు అలాగే పక్కన ఉన్నా రైతులు సిచ్చి మొక్కలను కాల్చారు. అందులో హరితహరం మొక్కలు సైతం కాలిపోయాయి. రోడ్డుకు ఇరువైపుల ఉన్న మొక్కలు కాలిపోతున్నా స్పందన కానరావడం లేదు. లక్షలు పెట్టి మొక్కలు నాటుతున్నారు. కాని ఏం లాభం మొక్కలకు రక్షణ లేకపోతే ఎలా అని వలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దిశా నిర్దేశంలో

రేవంత్‌రెడ్డి దేశానికే రోల్ మోడల్ సీఎం

- 30 ఏళ్ల సమస్యలు తీర్చిన ఘనుడు సిఎం రేవంత్‌రెడ్డి
- ఎస్సీ వర్గీకరణ.. బిసి రిజర్వేషన్ బిల్లు చట్టబద్ధత చారిత్రాత్మకం
- మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

కల్వకుర్తి, మార్చి 21 ప్రభాతవార్త: ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ దిశా నిర్దేశంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్నారని మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పేర్కొన్నారు. శుక్రవారం మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుక పాటుకు గురైందని పేర్కొంటూ రేవంత్ రెడ్డి సాహసోపేతమైన నిర్ణయాల వల్లదేశంలో రోల్ మోడల్ సీఎంగా రేవంత్ పనిచేస్తున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు 30గా అలుపెరగని ఉద్యమం చేశారని, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని పాలకులు ఎవ్వరు కూడా పట్టించుకున్న పాపాన పోలేదని రేవంత్‌రెడ్డి సాహసోపేతమైన నిర్ణయం తీసుకుని ఎస్టీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి అసెంబ్లీలో తీర్మానం చేసిన ఘనత రేవంత్ రెడ్డి అని సందర్భంగా గుర్తు చేశారు. మూడు దశాబ్దాలమాదిగల పోరాటానికి న్యాయం చేకూర్చేలా రేవంత్‌రెడ్డి గొప్ప నిర్ణయం తీసుకున్నారని అన్నారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా పట్టించుకోలేని బీసీరిజర్వేషన్ల అంశాన్ని రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో బీసీ బిల్లుకు చట్టబద్ధ కల్పించి 42 శాతం రిజర్వేషన్ వచ్చేలా చూశారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామీణప్రాంతాల వైద్యానికి విద్య ఉపాధిరంగాలకు రాష్ట్ర ప్రభుత్వం సంస్థ స్థానం కల్పిస్తూ ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. గత సీఎం కేసీఆర్ ప్రజా పాలన గాలికి వదిలి కుటుంబ పాలకు తీరదీశారని చిత్తరంజన్ దాస్ దుయ్యబట్టారు. పదేళ్లు రాష్ట్రలో పాలన కొనసాగించిన కేసీఆర్ ఆయన కుటుంబం ప్రజలకు అందుబాటులో లేకుండా ఉన్నారని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కెసిఆర్ కుటుంబపాలన ఎమ్మెల్యేలకు మంత్రులకు కూడా దర్శన

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్

మిచ్చే వారు కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. సాగునీటి ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలను దండుకొని నేడు ప్రజా పాలన గాలికి వదిలి ప్రతిపక్ష హోదాను మరిచి ఫామ్ హౌస్‌కు పరిమితమయ్యారని కెసిఆర్‌పై నిప్పులు చేరిగారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా రంజకమైన బడ్జెట్ అని ఆయన పేర్కొంటూ గతంలో ఎన్నడు లేని విధంగా అన్ని వర్గాల సంక్షేమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను విమర్శించే నైతిక హక్కు ప్రతి పక్షాలకు లేదని ఆయన పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కోట్ల రూపాయల అవినీతి జరిగిందని ఆయన సందర్భంగా అన్నారు. వచ్చే 10 ఏళ్లలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉంటాడని ఆయన పేర్కొంటూ మళ్లీ అధికారం కాంగ్రెస్ పార్టీ దేనని ఆయన అన్నారు. అనంతరం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెద్దయాదవ్ బీసీ సంఘం నాయకులు సైదులు గౌడ్, బీసీ సబ్ ప్లాన్ నాయకుడు గోపాల్, ఎస్సీ సెల్ కల్వకుర్తి అధ్యక్షులు వర్షపాకుల శేఖర్, రామాంజనేయులు, లక్ష్మయ్యగౌడ్ ఉన్నారు.

చెక్ డ్యాం నిర్మాణ పనుల పరిశీలన

బిజినేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త: గంగారం ఫారెస్ట్ బీట్‌లో ఆటవీ జంతువుల దాహార్తి తీర్చేందుకు మరి గట్టు సమీపంలో నిర్మిస్తున్న చెక్ డ్యామ్‌ను నాగర్ కర్నూల్ ఎఫ్ఆర్వో దేవరాజు శుక్రవారం ఉదయం ఆకస్మిక తనిఖీ చేశారు. చెక్ డ్యాం నిర్మాణానికి అవసరమైన మెటీరియల్ నాణ్యతగా ఉండాలని ఆదేశించారు. అలాగే నిర్మాణం పనులు పూరైతే వాటర్ క్యూరింగ్ పూర్తిస్థాయిలో చేపట్టాలన్నారు. పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సకాలంలో పనులు పూర్తి చేయించాలని గంగారంఫారెస్ట్ సెక్షన్ అఫీసర్ చంటిని ఆదేశించారు. చెక్ డ్యామ్ పూర్తయితే వేసవిలో ఈ ప్రాంతంలోని వన్యమృగాల దాహార్తిని తీర్చేందుకు పూర్తిస్థాయిలో ఈచెక్ డ్యాం ఎంతగానో ఉపయోగ పడుతుందని ఎఫ్ఆర్వో దేవరాజు చెప్పారు. అటవీ ప్రాంతంలో ఇప్పటికే సోలార్ పంపుసెట్లతో పాటు, పలుచోట్ల చెక్‌డ్యామ్ నిర్మాణాలు చేపట్టి వేసవిలో వన్యమృగాల దాహార్తి తీర్చేందుకు ప్రత్యేకమైన ఏర్పాటు చేసినట్లు ఎఫ్ఆర్ఓ వివరించారు.

నిరుపేదలకు వంట సరుకుల పంపిణీ

మక్తల్ టౌన్, మార్చి21 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీలోని 12వ వార్డులో రంజాన్ సందర్భంగా 100 మంది నిరుపేదలకు వంట సరుకులను మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, అన్వర్ హుస్సేన్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శాంతి కుమార్, డా. మునావర్ అలీ,హమత్ బాయ్, మహబూబ్ అలీ, మనన్, సాదిక్‌లు పాల్గొన్నారు.

ఫిట్నెస్ లేని వాహనాలు రోడ్డుపైకి వస్తే చర్యలు తప్పవు

- జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అధికారి బి.మానస

వనపర్తి క్రైమ్, మార్చి 21 ప్రభాతవార్త: ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ ఆదేశాల మేరకు వనపర్తి డిటిఓబి. మానస నేతృత్వంలో వనపర్తి జిల్లాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి బి. మానస శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వానదారులు సకాలంలో ప్రభుత్వ రోడ్డు ట్యాక్స్ చెల్లించని వాహనదారులు సంబంధించిన ఫిట్నెస్, ఇన్సూరెన్స్, పొల్యూషన్, మొదలగునవి పెండింగ్లో లేకుండా చూసుకోవాలని డిటిఓ కోరారు. ఈనెల 31 తేదీ లోగా రోడ్డు టాక్స్,ప్లేట్ లేని వానాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

భీల్లాఘణపురం, మార్చి 21 ప్రభాతవార్త : మండల పరిధిలోని పర్వతాపూర్ గ్రామంలో శుక్రవారం బెల్ స్టార్ మైక్రో ఫైనాన్స్ వారి ఆధ్వర్యంలో తూడుకుర్తి గ్రామము ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి డాక్టర్ల బృందం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్ స్టార్ మైక్రో ఫైనాన్స్ మేనేజర్ మాట్లాడుతూ గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి 100 మందికి పైగా గ్రామస్తులు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారని అందులో 18 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని వైద్యులు గుర్తించారని మిగతా వారికి వారి కంటి వైద్యానికి సంబంధించి కళ్లద్దాలు,వైద్య పరికరాలను అందించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ నిర్మల సుదర్శన్ డాక్టర్లు ముఖేష్, వెంకటయ్య ,సిబ్బంది శివాజీ ,జ్యోతి, గ్రామస్తులు పెద్ద మల్లారెడ్డి ,కదిరి రాములు, రవీందర్‌రెడ్డి, కే.మహేందర్ పాల్గొన్నారు.

ఆశ వర్కర్ల వినతి

ధన్వాడ, మార్చి 21 ప్రభాతవార్త: ఆశ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కారించాలని కోరుతు శుక్రవారం ధన్వాడ ప్రాథమి ఆరోగ్య కేంద్రం ముందు ధర్నా నిర్వహించారు. ఆశ వర్కర్ల సమస్యలతో పాటుగా ఆశలకు నెలకు రూ. 18000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశల వేతనలను పెంచుతామని హామీ ఇవ్వాడం జరిగిందన్నారు. కాని హామీలు నెరవేడం లేదంటు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం వైద్యాధికారిణికి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆశ సర్వర్లు విజయలక్ష్మి చంద్రకళ, మసమ్మ లక్ష్మి, అంజిలమ్మ,భాగ్య, నర్సింగమ్మ పాల్గొన్నారు.

ఇటిక్యాల, మార్చి 21 ప్రభాతవార్త : తెలంగాణలో వైద్య ఆరోగ్య శాఖలో గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలకు నెలకు 18 వేల ఫిక్స్‌డ్ వేతనం ప్రభుత్వం చెల్లించాలని అలాగే ఇతర పలు డిమాండ్లను నెరవేర్చాలని నిరసిస్తూ సిఐటియు సంఘం పిలుపుమేరకు శుక్రవారం మండల ఆశా కార్యకర్తలు ఆసుపత్రి ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. అనంతరం ఆశ కార్యకర్తల సంఘం సభ్యులు డా. రాధికకు ప్రభుత్వం మా డిమాండ్లను నెరవేర్చాలా చూడాలని ఆశ కార్యకర్తలు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు..

భూగర్భ జలాలు అడుగంటి పంటలు నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి జి. వెంకటరామిరెడ్డి

ఊట్కూరు, మార్చి 21 ప్రభాతవార్త: ఊట్కూరు మండల కేంద్ర పరిధిలోనివివిధ గ్రామాలలో రబిలో వేసుకున్న పంటలు భూగర్భ జలాలు అడుగంటడంతో తీవ్రంగా నష్టపోతున్న పరిస్థితి ఉందని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిడుగుర్తి గ్రామంలో రైతులు భాస్కర్, అశోక్, శివ పంట పొలాలను పరిశీలించడం జరిగింది. రైతులు ఈ రబిలో బోరు కింద మూడు ఎకరాలు సాగు చేసుకోగా భూగర్భ జలాలు అడుగంటడంతో సుమారు 1.20 ఎకరాల పంట నీరు లేక ఎండిపోతున్న పరిస్థితి ఎకరా వరి పంట సాగుకు సుమారు రూ. 30 వేల పైగా ఇప్పటికే పెట్టుబడి పెట్టి ఉన్నారు రైతులు. జిల్లాలో పంటలు ఎండుతున్న రైతుల భూములనునమోదు చేసి పరిహారం అందే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలి అన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు రూ. 25 వేల చొప్పున రైతాంగానికి పరిహారం చెల్లించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ వాళ్లు డిమాండ్ చేశారు. ఈ పంటల పరిశీలన కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బి.నారాయణ, రైతు సంఘం నాయకులు శంకర్,సిపిఎం గ్రామనాయకులు ఎం.అంజప్ప,రైతులు భాస్కర్,అశోక్, శివ పాల్గొన్నారు.

బోరులో నుంచి సన్నగా వస్తున్న నీటిని పరిశీలిస్తున్న దృశ్యం

భిన్నరుచుల సమ్మేళనంతో ఫుడ్ ఫెస్టివల్

బిజినేపల్లి, మార్చి21 ప్రభాతవార్త: సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అని శ్రీవెంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్‌సైన్స్ డిగ్రీపీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. పి.రాములు అన్నారు. శుక్రవారం కళాశాలలో విద్యార్థులు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థినులే స్వయంగా రకరకాల వంటలతోపాటు చిరు తిళ్లను తయారు చేసి ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ ఫెస్టివల్‌లో తెలంగాణ వంటకాలైన పులిహోరా,కొబ్బరి లడ్డు, రవ్వలడ్డూ, సున్నుండలు, జొన్న రొట్టెలు, జొన్న పరోట, మునగ కాయపప్పు వంటి సంప్రదాయ వంటకాలతో పాటు కాకినాడ మడత కాజా, మటన్, వెజ్ బిర్యానీ, ఉగాది పచ్చడి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హాని చేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. విద్యార్థినులు చదువుతోపాటు వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను ఆహార పదార్థాల ప్రాధాన్యత గురించి తెలియజేయడానికి ఇలాంటి ఫుడ్ ఫెస్టివల్ ఎంతగానో దోహదపడతాయని ప్రిన్సిపల్ అన్నారు. ఈ ఫుడ్ ఫెస్టివల్‌లో విద్యార్థినులు తయారు చేసిన వివిధ రకాల వంటకాలను ప్రిన్సిపల్‌తో పాటు అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం ఫుడ్ ఫెస్టివల్ రుచులను ఆరగించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మజ, లైబ్రేరియన్ వర్కాల శ్రీనివాస్, అధ్యాపక బృందం డా. సుష్మ, డా.నాగరాజు, శివ, డా.రాధా కుమారి, డా. నాగలింగం, డా. స్వప్న,వెంకటయ్య, రమేష్ , యాదగిరి, మహేశ్వర్ జి.మనోజ్ కుమార్, ప్రకాష్ బాబు, ప్రవలిత,రమ్య, సీనియర్ అసిస్టెంట్ కవిత,అధ్యాపకేతర బృందం అక్బర్, కురుమయ్య, బాలస్వామి, నాగేష్ తదితరులు ఉన్నారు.

పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి టౌన్,మార్చి21 ప్రభాతవార్త: జిల్లాలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించిన దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో వివిధ కులవృత్తులకు సంబంధించి పీఎం విశ్వకర్మ కింద ఎంపికై శిక్షణ తీసుకున్న లబ్ధిదారులకు అవగాహన సమావేశం నిర్వహించారు. అనంతరం వారికి ధ్రువపత్రాలను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ పీఎం విశ్వకర్మ పథకాన్ని వృత్తిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పీఎం విశ్వకర్మ పథకం కింద చేతివృత్తుల వారికి శిక్షణ ఇచ్చిన సింక్రోస్ సర్వ్ ఏజెన్సీకి కలెక్టర్ అభినందనలు తెలిపారు. శిక్షణ తీసుకున్న వారంతా సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో, పెండింగ్‌లో ఉన్న పీఎం విశ్వకర్మ అప్లికేషన్లను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లకు

విశ్వకర్మ లబ్ధిదారుల అవగాహన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

ఆదేశించారు. ధ్రువపత్రాలు అందుకున్న వారిలో 37 మంది కుమ్మరి చేతి వృత్తుల వారు,33 మంది శిల్పి శిక్షణ పొందిన వారు, మరికొందరు ఇతర చేతివృత్తుల్లో శిక్షణ పొందిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎమ్ఈ ఏడి శివరాం ప్రసాద్ జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభిని, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్యను శాలువాతో సన్మానించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఎంఎస్ఎంఈ ఏడి శివరాం ప్రసాద్, పరిశ్రమల శాఖ జీఎం జ్యోతి, బిజీ సంక్షేమ అధికారి ఇందిరా, పరిశ్రమల శాఖ అధికారి నాగేష్, ఎల్‌డిఎం కౌశల్ కిషోర్ పాండే, అసిస్టెంట్ ఎల్‌డిఎం సాయి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సంబడ వర్గాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్

వెల్దండ, మార్చి 21 ప్రభాతవార్త: రాష్ట్రంలో సంవత్సరాల తరబడి నిరీక్షణతో అభివృద్ధికి, సంక్షేమానికి, సామాజిక న్యాయానికి దూరమైన అణగారిన, దళిత వర్గాలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో సబండ వర్గాల సంక్షేమం, సమగ్రాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.మోతీలాల్ నాయక్ అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ హేతుబద్ధీకరణ బిల్లు, బీసీ కులాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో బిల్లులను ఏకగ్రవంగా ఆమోదించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మోతీలాల్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా రాజ్యంగ పరిరక్షణ కోసం, అట్టడుగు వర్గాల సామాజిక న్యాయం కోసం నిరంతరం శ్రమిస్తూ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీవర్గాలకు శాశ్వతమైన అభివృద్ధి జరగాలనే సంకల్పంతో భారత్ జోడో యాత్ర నిర్వహించి దేశానికి దిక్సూచి దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలని రాహుల్ గాంధీ తెలిపారని ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో రాహుల్ గాంధీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సి వర్గీకరణతో పాటు బీసీ కులగణన చేపట్టి 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో చట్టం చేసి చిత్తశు ద్ధిని చాటుకున్న దళిత,బడుగు వర్గాల వైతాళికుడిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయ్యారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ తాలుకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి,సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్, కాంగ్రెస్ నాయకులు తక్కళ్ళపల్లి శేఖర్,సేవాదళ్ పుల్లయ్య,ఎర్ర శ్రీను ముదిరాజ్,శ్రీనివాస్‌యాదవ్,పోలె రాజు,గుద్దెటి నారాయణ, వెంకట్ నాయక్,తిరుపతిరెడ్డి, వెంకటయ్య ముదిరాజ్, కృపానందం,మల్లయ్య,రమేష్ గౌడ్,,దశరథ్ నాయక్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని మహిళ మృతి

వెల్దండ, మార్చి 21 ప్రభాతవార్త: వెల్దండ మండలంలోని తుంకిబండ తాండ జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తు తెలియని మహిళ 50 సంవత్సరాలు మృతి చెందడంతో పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్ది సైదమ్మ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. సందర్భంగా పంచాయతీ కార్యదర్శి సైదమ్మ మాట్లాడుతూ గురువారం రాత్రి మృతి చెందిన గుర్తు తెలియని మహిళను వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అట్టి వాహనాన్ని గుర్తించి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు.

ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి

బిజినేపల్లి, మార్చి 21 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మిద్దె రాములు అన్నారు. బోయాపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి రూ.10లక్షల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను శుక్రవారం ప్రారంభించారు. గత ప్రభుత్వం 10సంవత్సరాల కాలం పాటు రాష్ట్రాన్ని పాలించిన గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రకాలుగా గ్రామాలను అభివృద్ధి పరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు వెంకటస్వామి, డైరెక్టర్ వెంకటస్వామి సేవాదళ్ మండల అధ్యక్షులు దాసర్ల సైదులు, కె. తిరుపతయ్య, మిద్దె మల్లేష్, ఆనందం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుంది

నారాయణపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త : రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదానత్ ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశంలో మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించడానికి లోక్ అదాలత్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మే 10న జరిగే లోక్ అదాలత్ కార్యక్రమం విజయవంతం చేయడానికి అన్ని టీములు సిద్ధంగా ఉండాలని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్, జూనియర్ సివిల్ జుడ్జే ఫరహీన్ బేగం కోస్గి, డీస్పీ లింగయ్య, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్, బాలప్ప, ఆర్డీవో ఆఫీసర్, డిఫెన్స్ కౌన్సిల్స్ కె.లక్ష్మిపతి గౌడ్, నాగేశ్వరి, పోలీస్ అధికారులు ఉన్నారు.

మొబైల్‌ను బాధితునికి అప్పజెప్పిన ట్రాఫిక్ ఎస్సై

గద్వాల టౌన్, మార్చి 21 ప్రభాతవార్త: పొగుట్టుకున్న మొబైల్ ఫోన్ ను ఎస్సై బాలచంద్రుడు బాధిత వ్యక్తి అయిన పరుష రామునికి అందజేశారు. ధరూరు మండలం, నెట్టెంపాడు గ్రామానికి చెందిన మెకానిక్ పరుష రాముడు కు సంబంధించిన మొబైల్ ఫోన్ పొగుట్టుకోగా అది ప్రభుత్వ ఆసుపత్రి ముందు పడిపోవడంతో అట్టి ఫోన్‌ను ట్రాఫిక్ ఎస్ఐ పెట్రోలింగ్ చేస్తుండగా మొబైల్ ఫోన్ లభించింది. ఈ మొబైల్ ఫోన్ పూర్తి వివరాలు తెలుసుకొని బాధితుడు మెకానిక్ పరశురాముడుకు పోగొట్టుకున్నట్లు తెలిసింది. మొబైల్ ఫోన్ ను ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు, వారి సిబ్బంది చేతుల మీదుగా పరుష రామునికి అందజేశారు.

భూసేకరణ ప్రక్రియలో వేగం పెంచాలి

- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

నారాయణపేట టౌన్, మార్చి 21 ప్రభాతవార్త: నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియ మరింత వేగం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ రెవెన్యూ, నీటి పారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. నారాయణ పేట కొడంగల్